


నేటిధాత్రి
తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

శనివారం 26-09-2026 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 163 రూ॥ 6.00





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888



# “డిఐజి” కనుసన్నల్లోన్లే డిప్యూటేషన్లు!

# అక్రమ రిజిస్ట్రేషన్లలో 50 శాతం కమీషన్లు!






- అవినీతి తగ్గించే ప్రయత్నంలో పాలకులు!
- మరింత సంపాదన పెంచుకునే వ్యూహంలో ఉద్యోగులు!!
- అనుకున్నదొక్కటి! అయినది ఒక్కటి!!
- శత కోటి దరిద్రాలకు అనంత కోటి ఉపాయాలు!?
- రిజిస్ట్రేషన్ శాఖలో అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయింది?
- ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురౌతోంది?




## ప్రక్షాళన దిశగా మార్పుల కోసం ప్రయత్నం చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

- మంత్రి ఒకటి తలిస్తే ఆ “డిఐజి” మరొకటి తలిచారు!
- మంత్రి ఆలోచన ఆ “డిఐజి” తనకు అనుకూలంగా మలుచుకున్నారు?
- పెద్ద ఎత్తున ఉద్యోగులను జోన్ మార్చి ఆదాయం ఎక్కువగా ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు తెచ్చారు!
- ఇక్కడే చాలా వ్యూహాత్మకంగా “డిఐజి” వ్యవహారించారు!
- ”డిఐజి” కి తెలిసిన ఉద్యోగుల చేత కార్యాలయాలు నింపేశారు?
- పది శాంతం అందే కమీషన్ 50 శాతం అందేలా చేసుకున్నారు?
- ఆ జిల్లా నుంచే అనేక మంది ఉద్యోగులను డిప్యూటేషన్ మీద తెచ్చారు?
- ఫైనాన్సియల్ డిస్టిక్ట్ లో నింపేశారు?
- ఒక జోన్ ఉద్యోగులను మరో జోన్ లోకి తీసుకురావడం కుదరదు?
- అయినా నిబంధనలు ఉల్లంగించి ఉద్యోగులను డిప్యూటేషన్ మీద “డిఐజి” తీసుకొచ్చారు?
- జరుగుతున్న తతంగామంత “మంత్రి” దృష్టికి వెళ్ళిందని సమాచారం?
- చెప్పి చెప్పి “మంత్రి” గారికి కూడా విసుగొచ్చిందట?
- ఆ “డిఐజి” ని ఇతర జిల్లాకు బదిలీ చేశారు!
- అయినా అక్రమ సంపాదన లో ఆ “డిఐజి” కి వాటాలు వెళ్తూనే వున్నాయి?
- ఇప్పుడున్న సంపాదనకు వంద రేట్లు కమీషన్లు అందుకోవచ్చనుకుంటున్నారు?
- హైదరాబాద్ లోనే నివాసం ఉండొచ్చు?
- ఆస్తులను పరిరక్షించు కోవచ్చు?
- అవినీతి కి అడ్డు అదుపు లేకుండా చేశారు?
- సమస్యను పెనం మీద నుంచి పొయ్యిలో పడేశారు!
- ఉద్యోగుల నుంచి అందే పర్సంటెజ్ అయిదింతలు పెంచుకున్నారు!
- డిప్యూటేషన్ మీద వచ్చిన ఉద్యోగులు అక్రమ రిజిస్ట్రేషన్లు సాగిస్తూనే వున్నారు?
- లంచాలు విచ్చలవిడిగా తీసుకుంటున్నారు?
- అవకాశం వచ్చినప్పుడే సంపాదించుకోవాలనుకుంటున్నారు?

## డిప్యూటేషన్ మీద వచ్చిన వాళ్ళను పంపించేస్తేనే దరిద్రం పోతుందని జనం అంటున్నారు?

- కాలు కదపకుండా శాఖను ఏలొచ్చు అని “డిఐజి” కొత్త ఆలోచన చేస్తున్నారు??
- ఇదిలా వుంటే ఇతర జిల్లాకు వెళ్లడం ఆ “డిఐజి” కి సుతారం ఇష్టం లేదు?
- మళ్లీ “జాయింట్ ఐజీ” పోస్ట్ కోసం ప్రయత్నాలు సాగిస్తున్నారని సమాచారం?
- అవసరమైతే కోర్టు ను ఆశ్రయించైన “జాయింట్ ఐజి” కావాలని చూస్తున్నట్లు తెలుస్తోంది?
- “జాయింట్ ఐజీ” పోస్ట్ స్టేట్ పోస్ట్?
- తెలంగాణ లోని అన్ని జిల్లాల “డిఆర్” లు, “సబ్ రిజిస్ట్రార్లు” చేతిలో వుంటారు?
- కూర్చున్న చోటుకే కమీషన్లు తెప్పించుకోవచ్చు?

02 లో



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

# "డిఐజి" కనుసన్నల్లోనే డిప్యూటేషన్లు!

# అక్రమ రిజిస్ట్రేషన్లలో 50 శాతం కమీషన్లు!









- అవినీతి తగ్గించే ప్రయత్నంలో పాలకులు!
- మరింత సంపాదన పెంచుకునే వ్యూహంలో ఉద్యోగులు!!
- అనుకున్నదొక్కటి! అయినది ఒక్కటి!!
- శత కోటి దరిద్రాలకు అనంత కోటి ఉపాయాలు!?
- రిజిస్ట్రేషన్ శాఖలో అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయింది?
- ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురౌతోంది?

## ప్రక్షాళన దిశగా మార్పుల కోసం ప్రయత్నం చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




- మంత్రి ఒకటి తలిస్తే ఆ "డిఐజి" మరొకటి తలిచారు!
- మంత్రి ఆలోచన ఆ "డిఐజి" తనకు అనుకూలంగా మలుచుకున్నారు?
- పెద్ద ఎత్తున ఉద్యోగులను జోన్ మార్చి ఆదాయం ఎక్కువగా ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు తెచ్చారు!
- ఇక్కడే చాలా వ్యూహాత్మకంగా "డిఐజి" వ్యవహరించారు!
- "డిఐజి" కి తెలిసిన ఉద్యోగుల చేత కార్యాలయాలు నింపేశారు?
- పది శాంతం అందే కమీషన్ 50 శాతం అందేలా చేసుకున్నారు?
- ఆ జిల్లా నుంచే అనేక మంది ఉద్యోగులను డిప్యూటేషన్ మీద తెచ్చారు?
- ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ లో నింపేశారు?
- ఒక జోన్ ఉద్యోగులను మరో జోన్ లోకి తీసుకురావడం కుదరదు?
- అయినా నిబంధనలు ఉల్లంగించి ఉద్యోగులను డిప్యూటేషన్ మీద "డిఐజి" తీసుకొచ్చారు?
- జరుగుతున్న తతంగామంత "మంత్రి" దృష్టికి వెళ్ళిందని సమాచారం?
- చెప్పి చెప్పి "మంత్రి" గారికి కూడా విసుగొచ్చిందట?
- ఆ "డిఐజి" ని ఇతర జిల్లాకు బదిలీ చేశారు!
- అయినా అక్రమ సంపాదన లో ఆ "డిఐజి" కి వాటాలు వెళ్తూనే వున్నాయి?

హైదరాబాద్, నేటిధాత్రి:

రాష్ట్రంలో అవినీతి విపరీతంగా పెరిగిపోతోందని దానిని కట్టడి చేయాలని ప్రభుత్వం ఎంత చూసినా అదికారుల అవినీతి మాత్రం ఎక్కడా తగ్గడం లేదు. పైగా పాలకులు ఊహించని మార్గాలు వెతుక్కుంటున్నారు. ప్రభుత్వం ఆలోచనలను కూడా లంచాలకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. అవినీతి కట్టడి చేసేందుకు ప్రభుత్వం తీసుకునే చర్యలను కూడా లంచాలను మరింత సులువుగా అందించేలా అదికారులు రూపకల్పన చేస్తున్నారు. ప్రభుత్వం ఒకటి అనుకుంటే ఉద్యోగులు మరొకటి చేస్తున్నారు. మొత్తానికి ఉద్యోగుల అవినీతి అనేది మరింత పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. ఓ వైపు ఏసిబి అధికారులు రాష్ట్రంలో అవినీతి పరులు భరతం పడుతున్నారు. నిత్యం లంచావతారులను పట్టుకునేందుకు జల్లెడ పడుతున్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏసిబి అదికారులు తీరిక లేకుండా పనిచేస్తున్నారు. వారి బుర్రలకు ఎంతో పదును పెడుతున్నారు. చాకచక్యంగా అవినీతి పరులైన అధికారులను పట్టుకుంటున్నారు. నెలలో కనీసం పది మందినైనా పట్టుకుంటున్నారు. ఈ మూడేళ్లలో వందలాది మంది అవినీతి పరులైన అదికారులను పట్టుకొని జైలుకు పంపించారు. అయినా ఉద్యోగుల్లో భయం అనేది కనిపించడం లేదు. లంచం తీసుకోవాలంటే భయపడే పరిస్థితి రావాలి. కాని అంతకు మించి లంచాలు తీసుకునే తెలివి తేటలు ప్రదర్శిస్తున్నారు. ఏసిబికి చిక్కకుండా, గతం కంటే ఎక్కువ లంచాలు ఎలా తీసుకోవాలో అనే పనిలో పడ్డారు. ఉద్యోగరిత్యా భాధ్యతలను వదిలేసి, లంచాలు తీసుకోవడమే కర్తవ్యమన్నట్లు వ్యవహరిస్తున్నారు. శతకోటి దరిద్రాలకు అనంత కోటి ఉపాయాలు పన్నుతున్నారు. తెలంగాణలోఎక్కువగా అవినీతి జరిగే నాలుగైదు శాఖల్లో రిజిస్ట్రేషన్ల శాఖ ఒకటి. ఆ శాఖ మీద వున్నన్ని ఆరోపణలు మరే శాఖలో వినిపించవు. ఆ శాఖలో పట్టుబడినంత మంది అవినీతి ఉద్యోగులు మరే ఏ శాఖలోనూ వుండరు. అలాంటి శాఖలో అవినీతి ఎలా తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా తలలు పట్టుకుంటోంది. ఎక్కడైతే ఎక్కువ రిజిస్ట్రేషన్లకు ఆస్కారముందో ఆయా జిల్లాల్లో అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయింది. పైగా అక్రమ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. వాటిని కట్టడి చేయాలని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేసిన ఆలోచనకు ఓ ఉన్నతాదికారి తనకు అనుకూలంగా మల్చుకున్నారు. చాలా చాకచక్యంగా అవినీతి సామ్రాజ్యాన్ని విస్తరించకున్నారు. మూడో కంటికి కనిపించకుండా లంచాల మార్గం ఏర్పాటు చేసుకున్నారు. లంచాలు ఎలా తగ్గించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రయత్నం చేస్తుంటే ఆ ప్రయత్నాన్ని కూడా లంచాల మార్గం చేసుకోవడం సామాన్యమైన విషయం కాదు. అంటే ఓ వైపు ప్రభుత్వాన్ని సవాలు చేయడం? మరో వైపు తాము లంచాలు తీసుకోకుండా వుండలేమన్న ధీమాను పరోక్షంగా తేల్చి చెప్పడమే అవుతుంది. ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురౌతుందని తెలిసినా సరే పనులెందుకు ఉద్యోగులుఉదారంగా చేయాలనుకుంటున్నట్లున్నారు. తాము జీతాలు తీసుకొని పనిచేస్తున్నామన్న సంగతిని మర్చిపోతున్నారు. ఎందుకంటే వచ్చేల ంచాల ముందు జీతాలు చాలా చిన్నవైపోతున్నాయి. తెలంగాణలో ఓ డిఐజీ చేసిన పనికి రిజిస్ట్రేషన్ల శాఖనే విస్తుపోతోంది. మొన్నటి వరకు ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ డిఐజీగా, అదనపు ఐజిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. అంతే కాకుండా ఆ జిల్లా డిఆర్‌గా కూడా ఏక కాలంలో మూడు పోస్టులు నిర్వహించారు. దాంతో ఎక్కడ చూసినా ఆదాయామే అదాయం కనిపించింది. ప్రభుత్వం అవినీతిని తగ్గించేందుకు చేసిన ఉద్యోగుల డిప్యూటేషన్ల ప్రక్రియను తనకు ఎంచక్క అనుకూలంగా మార్చుకున్నారు. ఓ జిల్లానుంచి రిజిస్ట్రేషన్ శాఖలో జూనియర్ అసిస్టెంట్ స్ధాయి ఉద్యోగులను తీసుకొచ్చిన తన కంట్రోల్‌లో వున్న జిల్లాలో పోస్టింగ్‌లు ఇచ్చేశారు. అంతకు ముందుకు జరిగిన రిజిస్ట్రేషన్లలో పదిశాతం కమీషన్ ఆ ఉన్నతాదికారికి ముడుతూ వుండేది. ఎప్పుడైతే డిప్యూటేషన్ మీద విచ్చన ఉద్యోగులు తీసుకునే లంచాలలలో 50శాతం ఇచ్చేలా ఆ ఉన్నతాదికారితో అంగీకారం కుదుర్చుకున్నారు. నిజానికి ఇతర జిల్లాల నుంచి డిప్యూటేషన్ల మీద ఉద్యోగులను మరో జిల్లాకు తీసుకురావొద్దు. అయినా ఆ నిబంధనలను కూడా ఉల్లంఘించారు. తనకు అనుకూలమైన ఉద్యోగులను రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో నింపేశారు. నెల నెల 50శాతం కమీషన్లతో లంచాలు తీసుకుంటున్నారు. ఉన్నతాదికారే కావాలని తెప్పించిన ఉద్యోగులు కావడం వల్ల ఇష్టం వచ్చినట్లు లంచాలు తీసుకుంటున్నారు. అక్రమ రిజిస్ట్రేషన్లు ఉద్యోగులు సాగిస్తున్నారు.

ఈ విషయం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి తెలిసినట్లు సమాచారం. దాంతో అప్పటికే పలు మార్లు ఆ ఉన్నతాదికారిని మంత్రి హెచ్చరించినట్లు తెలుస్తోంది. ఇక పదే పదే వస్తున్న పిర్యాధులను తట్టుకోలేక, ఓపిక నశించి మంత్రి ఆ ఉన్నతోద్యోగిని మరో జిల్లాకు ట్రాన్స్‌ఫర్ చేశారు. ఎంత చెప్పినా, ఎన్ని సార్లు నచ్చ జెప్పినా, ఆఖరుకు హెచ్చరించినా ఆ ఉన్నతోద్యోగి తీరు మారలేదు. దాంతో పొరుగు జిల్లాకు పంపించారు. దాంతో ఆ ఉన్నతోద్యోగి అనుకున్నది ఒకటి. జరిగింది మరొకటి. దాంతో ఎలాగైనా సరే మళ్లీ తాను అదే పోస్టులోకి వెళ్లాలి? ఎలాగైనా ఆ మళ్లీ పోస్టుసాధించాలి. అంతకు ముందు ప్రభుత్వం ఎంతో నమ్మకంగా ఇచ్చిన అదనపు బాధ్యతలను అదునుగా న్యాయ పోరాటం చేయడానికి ఆ ఉన్నతోద్యోగి ప్రయత్నాలు మొదలు పెడుతున్నట్లు తెలుస్తోంది. ఓ వైపు డిప్యూటేషన్ మీద వచ్చిన ఉద్యోగులు నెల నెల 50శాతం కమీషన్లు పంపిస్తున్నారు. అయినా ఆమె సంపాదనకు ఆకలి తీరడం లేదు. ఇంతకు ముందు డిఐజీతోపాటు అదనపు ఐజి పోస్టు కూడా నిర్వహించారు. ఇప్పుడు ఆ పోస్టు కూడా కావాలని కోరుకుంటున్నారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ నుంచిమరో జిల్లాకు ట్రాన్స్‌ఫర్ కావడంతో సహజంగా అదనపు బాధ్యతలన్నీ తొలగిపోతాయి. అయినా సరే ఏ జిల్లాకు వెళ్లినా తనకు ఆ అదనపు ఐజి పోస్టు వుండాలని ఆ ఉన్నతోద్యోగి కోరుకుంటున్నారు? అంతే కాకుండా తిరిగి ఫైనాన్షియల్ డిస్ట్రిక్టు రావాలని చూస్తున్నారు. ఇటు డిప్యూటేషన్ మీద వచ్చిన ఉద్యోగులు కూడా పట్టుబడినా ఉద్యోగం పోదన్న దీమాతో వున్నారట? తాము లంచాలు తీసుకుంటూ దొరికినా ఎక్కడి నుంచి వచ్చారో అక్కడికి పంపిస్తారే తప్ప డిప్యూటేషన్లో చర్యలు తీసుకునే అవకాశంలేదని అంటున్నారట. జోన్‌లో వున్నా మరో జిల్లాకు వెళ్లే అవకాశం లేదు. కాని ఎవరికీ రాని అవకాశం ఆ ఉద్యోగులకు వచ్చింది. దీపం వున్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకుందామన్న ధోరణిలో పని చేస్తూ లంచాలు తీసుకుంటున్నారు. ఎవరికి పంపాల్సిన వాటాలు వారికి పంపిస్తున్నారు. ముందుగా డిప్యూటేషన్‌మీద వచ్చిన ఉద్యోగులను తిరిగి వారి స్ధలాలకు పంపిస్తే గాని ఆ జిల్లా రిజిస్ట్రేషన్లకు పట్టిన దరిద్రం పోదని జనం అంటున్నారు. పైగా తమ కార్యాలయాల్లో ఇతర జిల్లా నుంచి వచ్చిన ఉద్యోగులు పెత్తనం చేస్తుంటే చూసి ఆ ఉద్యోగులు భరించలేకపోతున్నారట. మొత్తం మీద ఆ ఉద్యోగులను తిరిగి యధా స్ధానాలకు పంపాలని జనంకోరుకుంటున్నారు. వాళ్ల లంచాల భరితెగింపును భరించలేమని అంటున్నారు. అయితే ఎలాగైనా మళ్లీ అదనపు ఐడి పోస్టును పొందేందుకు న్యాయ స్ధానాన్ని ఆ ఉన్నతోద్యోగి ఆశ్రయించనున్నట్లు విశ్వసనీయమైన సమచారం. ఎందుకంటే ఆ పోస్టు వస్తే కాలు కదపకుండా శాను ఏలొచ్చు. ఇప్పుడు కేవలం జల్లా కార్యాలయాల నుంచి అందే లంచాలే కాదు, తెలంగాణ మొత్తం కార్యాలయాలనుంచి కూడా లంచాలు అందుకోవచ్చు. ఎలాగూ ఇతర జిల్లాకు వెళ్లడం సుతారం ఇష్టం లేని ఆ ఉన్నతోద్యోగి, న్యాయస్ధానాన్ని ఆశ్రయించి తిరిగి ఆ అదనపు ఐజి పోస్టును పొందాలని విశ్వ ప్రయత్నాలు సాగిస్తున్నట్లు సమాచారం. అప్పుడు హైదరాబాద్‌లోనే వుండొచ్చు. ఆస్ధులను పరిరక్షించుకోవచ్చు. కూర్చున్నచోటే కమీషన్లు తెప్పించుకోవచ్చు???

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి